01ATP06F_01ATP06F.qxd 06-02-2025 PM 11:00 Page 1






# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 07 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


### కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచండి

**- 10 వతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**- విద్యాశాఖ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె**



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యాశాఖ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న విద్య సమస్యలపై విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి సమీక్ష నిర్వహించారు.సమీక్షకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, డీఈవో కిష్టయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ పేద కుటుంబాలకు చెందిన వారేనని వారికి కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఎంతో ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతోందని, అందుకు తగ్గట్లుగా విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై తక్షణం గుర్తించి వాటిని అమలు చేయాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న కంప్యూ టర్లు ,ఫర్నిచర్‌తోపాటు విద్యార్థుల రికార్డులను భద్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎంఈఓలకు , ప్రభుత్వం ప్రధాన ఉపాధ్యా యులకు ఉందనీ ఎమ్మెల్యే తెలిపారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థుల రికార్డుల తో పాటు ఉపాధ్యాయులకు ,విద్యార్థులకు సంబంధించిన మెటీరియల్స్ ,ఇతర ప్రభుత్వ సామాగ్రిని అత్యంత భద్రంగా ఉండే విధంగా నైట్ వాచ్మెన్ల ను నియమించుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలా లేని చోట వెంటనే వారిని భర్తీ చేయాలని మండల విద్యాశాఖ అధికారులకు సూచిం చారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడు జరిగే పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోవాలని నియోజక వర్గంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా అందుకు తగిన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గదుల కొరత ,మరుగుదొడ్ల సమస్య, త్రాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారా నికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు కింద చాలా ప్రభుత్వ పాఠశాలల్లో గదుల నిర్మాణ పనులు, భవ నాల నిర్మాణ పనులు జరిగా యని కొన్నిచోట్ల నిధుల సమ స్యతో అర్ధాంతరంగా పను లు ఆగిపోయాయని కొంత మంది ఎంఈ వోలు,ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి వాటిపై తనకు నివేదికలు ఇస్తే మంత్రి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో చాలాచోట్ల ఎంఆర్ సి భవనాలు శిథిలా వస్థకు చేరుకున్నాయని వాట కి మరమ్మతులు లేదా నూ తన భవనాలు నిర్మించే విధం గా ప్రభుత్వం ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యేను కోరారు. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజ కవర్గంలో ఎక్కడ డ్రాప్ ఔట్స్ ఉండకూడదని అందుకు విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థా యిలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య ప్రాధాన్యత పై అవగా హన కల్పించి విద్యార్థులను సక్రమంగా బడికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడా మూత పడకూడదని అందుకు తగినంత మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే విధంగా విద్యాశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికా రులను కోరారు.గత వైసిపి పాలనలో బకాయి పడిన విద్యార్థుల పెండింగ్ బిల్లులను మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రూ.718 కోట్లు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. సమీక్షలో నియోజకవర్గానికి సంబంధించిన 6 మండలాల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్,మోహన్ బాబు,జయచంద్ర ,రెడ్డప్ప, ప్రసాద్ ,ఖాదరవలి,రమణ,సురేష్,జిలాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

**- సైబర్ నేరాలపై సోషల్ మీడియాలో ప్రజల్లో అవగాహన**

**అనంతపురం, ఫిబ్రవరి 6, (ప్రభాత వార్త బ్యూరో)**

సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ తో జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేక సమావేశం గురువారం నిర్వహించారు.సృజనాత్మకతతో... సమాజ హితానికి దోహదపడే రీల్స్, పోస్ట్లు, కథనాలు, స్టేటస్ వీడియోలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ప్రజల శ్రేయస్సుకు ఉపయోగపడే రీల్స్, పోస్ట్లు, కథనాలు, స్టేటస్ వీడియోలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ కోరారు. సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలుపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు భాగస్వామ్యులు కావాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ కు జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ తో జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సైబర్ నేరాలు... కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న రోడ్డు ప్రమాదాలు... జీవితాలు నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాల అనర్థాలపై ప్రజల్లో చైతన్య తేవడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ మూడు అంశాలపై పోలీసు పరంగా అలుపెరగని కృషి చేస్తూ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదే సమయంలో సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో అవగాహన తీసుకొస్తే బాగుంటుందని సంకల్పించామన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని ప్రభావితం చేయడంలో సోషల్ మీడియా పాత్ర కీలకంగా మారిందన్నారు. సామాజిక మాధ్యమం అరచేతిలో ప్రపంచం. సేవలు విశ్వవ్యాప్తం. వినియోగం ఓ ఆనందం. భావాల వ్యక్తీకరణకు దోహదం. మధురానుభూతుల సంగమం. ఇలా ఒక్కటా రెండా మానవ జీవితంలో సామాజిక మాధ్యమాలది కీలక పాత్ర. ప్రస్తుతం అంతా సోషల్ మీడియా యుగం. కొందరు తమ టాలెంట్‌తో సోషల్ మీడియాలో క్రేజ్ సంపాదించుకుంటున్నారు. కొత్త తరహా వీడియోలు, కంటెంట్‌తో ఫ్యాన్స్ సంపాదించుకుంటున్నారు. ఇలాంటి యూట్యూబర్స్ సామాజిక బాధ్యతగా భావించి సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలుపై రీల్స్, పోస్ట్లు, కథనాలు, స్టేటస్ వీడియోలు చేయాలని కోరారు. ముఖ్యంగా...రోడ్డు ప్రమాదాల కట్టడి, ప్రమాదాలు జరిగినప్పుడు ఆ గోల్డెన్ హావర్ లో క్షతగాత్రులను సమీప ఆసుపత్రుల్లో చేర్పించి కాపాడటం, రోడ్డు సేఫ్టీ నిబంధనలపై ప్రజల్లో అవగాహన చేయడం... గంజాయి, తదితర మత్తు పదార్థాల అనర్థాలు, వాటి జోలికెళితే జీవితాలు ఎలా నాశనం అవుతాయి... తదితర కోణాలలో ప్రజల్ని అప్రమత్తం చేసేలా రీల్స్, పోస్ట్లు, కథనాలు, స్టేటస్ వీడియోలు తీయాలన్నారు. ప్రధానంగా యువతకు చేరేలా సోషల్ మీడియా ద్వారా సహకరించాలని ఎస్పీ కోరారు.సైబర్ నేరాలపై గత రెండు మూడేళ్లుగా జిల్లాలో జరిగిన చోరీలు, సైబర్ క్రైం ను విశ్లేషిస్తే దొంగతనాలలో పోగొట్టుకున్న సొత్తు కంటే అనేక రెట్లు అధికంగా సైబర్ నేరాలలో ప్రజలు మోసపోయారన్నారు. అత్యాశ, అమాయకత్వంతో పాటు ప్రజల్లో అవగాహన లేకపోవడమే. సైబర్ క్రైం ఏఏ కోణాల్లో జరుగుతాయి, వాటిని నిరోధించాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన చేశారు. ముఖ్యంగా ... డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / టాస్క్ / స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / జాబ్ ఫ్రాడ్ ... ఏ.పి . కె / లింక్ / మెసేజీ ఫ్రాడ్... ఏ.ఈ .పి.ఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై వివరించారు. సైబర్ క్రైం జరిగిన వెంటనే 1930 కు సమాచారం అందించాలని సూచించారు.రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోగొట్టుకుని ఆ కుటుంబాలు ఎలా రోడ్డున పడుతాయో ఎస్పీ వివరించారు. జిల్లాలో ఇటీవల జరిగిన ఓ యాక్సిడెంట్ లో మృతుల కుటుంబానికి ప్రభుత్వం ఆదుకున్నప్పటికీ ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉండటం... కుటుంబం చిన్నాభిన్నం జరిగింది. ఇలాంటి ఘటనలు జరుగకుండా ఉండాలంటే రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించేలా ప్రజల్లో అవగాహన తేవడమే... డ్రగ్స్ నియంత్రణ కోసం పోలీసుశాఖ, ప్రభుత్వం చాలా చర్యలు చేపట్టాయి. గంజాయి మూలాలు పెకలించడానికి ఇటీవలే ఈగల్ యాప్ ఆవిష్కరించి అన్ని జిల్లాలలో ఈగల్ టీమ్స్ ఉన్నాయి. ఎక్కడైనా డ్రగ్స్ ఆనవాళ్లు ఉంటే ఈగల్ బృందానికి లేదా తనకు లేదా సమీప పోలీసు స్టేషన్లో సమాచారం చేరవేయాలని సూచించారు. సమాచారం చేర వేసిన వివరాలేవి నమోదు కావని తెలిపారు. ఇవన్నీ ఒకెత్తయితే ప్రజల్లో ముఖ్యంగా యువతలో డ్రగ్స్ అనర్థాలపై అవగాహన తేవడానికి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ కృషి చేయాలన్నారు. అనంతరం ... డిస్కవర్ అనంతపురం వారూ తయారు చేసిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు, సైబర్ సెల్ సి.ఐ షేక్ జాకీర్, కోర్టు మానిటరింగ్ సెల్ సి.ఐ వెంకటేష్ నాయక్ మరియు 150 మంది సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పాల్గొన్నారు.



సోషల్ మీడియా వారితో జిల్లా ఎస్పీ జగదీష్ సెల్ఫీ

# ఆలయాల ట్రస్ట్ చైర్మన్‌ల నియామకానికి సన్నాహాలు

**- శ్రీ పేట ఆలయానికి పోటా పోటీ**



కరణం రమానందన్



భగీరథి నవీన్



భాస్కర్



రాజ్యలక్ష్మి మోహన్

**హిందూపురం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

ప్రజల్లో హిందూ ధార్మికతను పెంపొందించి, సనాతన ధర్మాన్ని సమర్థంగా అభివృద్ధి పరిచే దేవాలయాల పాలక మండళ్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటి కే రాష్ట్ర వ్యాప్తంగా అనేక నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన కూటమి ప్రభుత్వం తాజాగా ఆలయ ట్రస్టీల ఏర్పాటుపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి అంతర్గతంగా ఆదేశాలు రావడంతో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు ప్రాథమికంగా పరిశీలన ప్రారంభి ంచినట్లు తెలిసింది. హిందూపురం నియోజకవర్గంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర స్వామి దేవాల యానికి చైర్మన్‌గా మరోసారి కరణం రమా నందన్ కు అవకాశం కల్పించ నున్నట్లు సమాచారం. ప్రతి ఏటా మహా శివరాత్రి సందర్భంగా విశేష అభిషేకాలు, అలంకరణలు బ్రహ్మ రథోత్సవం ఘనంగా నిర్వహించేందుకు కృషి చేశారు. అదేవిధంగా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు, స్వామి వార్లకు ఇతర ప్రాంతాల నుంచి తెప్పించిన ప్రత్యేక పుష్పాలతో అలంకరణలు చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా ఈ ఏడాది భారీగా భక్తులు రావడంతో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, వారందరికీ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి శని, ఆదివారాల్లో భక్తుల కోసం ఉచిత వైద్య శిబిరా లను అందుబాటులో తెచ్చారు. అంతే కాకుండా లేపాక్షి దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే అమల్లోకి రానుంది. పార్టీల కతీతంగా ఆయనకు అందరి మద్దతు లభిస్తున్నది. ఇదిలా ఉండగా హిందూ పురం పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పేట వెంకటరమణ స్వామి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ పదవి ఉత్కంఠ గా మారింది. దేవాలయం అభివృద్ధికి, భారీ ఎత్తున దేవాలయ వేడుకలను నిర్వహించిన భగీరథి నవీన్ కు మరోసారి ఆలయ చైర్మన్ గా మెజారిటీ ఆర్యవైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆలయ చైర్మన్ గా నవీన్ బాధ్యతలు నిర్వహిస్తూ సొంతంగా భారీ వ్యయంతో మహా కుంభాభిషేకం నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు. తిరుమల తరహాలో తిరుప్పావై సేవ, కుడారై మొదలగు కైంకర్యాలను స్వామివారికి నిర్వహించారు. దేవాలయ తేరు పునః నిర్మాణానికి సొంతంగా రూ.3.80 లక్షలు అందించడం విశేషం. అదేవిధం గా ఆలయంలో నిత్య పూజలు, ఇతర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే కొందరు వ్యూహాత్మకంగా నవీన్ కు పదవి రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ దేవస్థానం చైర్మన్ పదవి కోసం ఆలయ ట్రస్ట్ మాజీ అధ్యక్షులు రాయల్ గోపాల్ మరోసారి ప్రయత్నిస్తున్నారు. దీని కోసం ఇప్పటికే ఎమ్మెల్యే బాలకృష్ణ కలిసి ఆయన అభ్యర్థించినట్టు తెలిసింది. తాతా ప్రమద్ నాథ్ కూడా పదవి కోసం పోటీ పడుతున్నారు. వ్యాస రాయలచే ప్రతిష్టించబడిన శ్రీ సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ పదవి రేసులో టిడిపి సీనియర్ నేత భాస్కర్(బాచి) ఉన్నారు. ఈ దేవాల యానికి సంబంధించిన అనేక ముఖ్య కార్యక్రమాల్లో భాస్కర్ చాలా ఏళ్లుగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. వివిధ వర్గాలతో తనకున్న విస్తృత పరిచయాలతో దేవాలయం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి భాస్కర్ తీసుకెళ్లినట్టు తెలిసింది. శ్రీ గుడ్డం రంగనాథ స్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ గా గతంలో పనిచేసిన రాజ్యలక్ష్మి మోహన్ ను మరోసారి ఈ పదవిలో నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండు దశాబ్దాల కాలంలో ఎవరు చేయనంత అభివృద్ధిని మోహన్ సొంతంగా, దాతల వ్యయంతో చేశారు. ఆలయం ముందు కళ్యాణమంటప నిర్మాణం, సిమెంట్ ప్లాట్ ఫారం ఏర్పాటు, పచ్చిక మధ్యలో శంకు, చక్రాలు, శ్రీకృష్ణ విగ్రహం మొదలగు వాటిని విజయవంతంగా ఏర్పాటు చేశారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి శాశ్వత ట్రస్టీ నందకిషోర్ ఉండగా సభ్యుల నియామాకానికి పరిశీలన జరుగుతోంది. శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం పాలక మండలిని కొనసాగి స్తారా, మార్పు జరుగుతుందా వేచి చూడాలి. పట్టణంలో దుకాణ సముదాయాల ద్వారా శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయానికి ఏటా రూ.18 లక్షలు, అనంత పద్మనాభ స్వామి ఆలయానికిరూ. 16 లక్షలు ఆదాయం వస్తోంది. పట్టణంలోనే ధనిక ఆలయంగా గుర్తింపు పొంది న శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి వివిధ చో ట్లరూ. 30 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడింది. ఇదిలా ఉండగా దేవాలయాల పాలక మండళ్ల నియామకం లో బాలయ్య సూచనలతో అర్హులు, సమర్థులైన వారినే ఎంపిక చేయాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు కృషి చేస్తున్నట్లు సమాచారం.

### అనంత మిత్ర పంచాయతీరాజ్ శాఖ సమస్యల

# ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

అనంతపురం రేడియోస్టేషన్‌లో గురువారం ఉదయం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని మున్సిపాలిటీ సమస్యల అంశంపై పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో కలిసి ప్రజలకు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండకు చెందిన కుళ్లాయిస్వామి మాట్లాడుతూ తాగునీటి సమస్య చాలా ఎక్కువగా వుందని సత్యసాయి వాటర్ రెండు వారాలకు ఒకసారి వస్తాయని అడితే జీతాలు రావట్లేదని, పైపులు పోయాయని చెప్పడం జరుగుతోందన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ సత్యసాయి వాటర్ స్కీంలో ఏవైనా సమస్యలు వుంటే పరిశీలించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. బుక్కరాయసముద్రం మండలం ఎస్‌సి కాలనీకి చెందిన గురుమూర్తి మాట్లాడుతూ కాలనీలో మెయిన్‌రోడ్డు నుండి కాలనీకి రోడ్డు లేదని ఏర్పాటు చేయాలని అలాగే నివసిస్తున్న ఇంటికి పట్టా కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ రోడ్డుకు సంబంధించి పంచాయతీ అధికారులు వచ్చి పరిశీలించిన తరువాత ఏ నిధులతో దానిని పూర్తి చేయాలో చూసి రోడ్డు ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. అలాగే మీరు నివసిస్తున్న ఇళ్లు గ్రామ కంఠంలో వుందా ప్రభుత్వ భూమిలో వుందా అధికారులు పరిశీలించి దానిని ఏవిధంగా పరిష్కరిస్తామనేది మీకు చెప్పడం జరుగుతుందన్నారు. రామగిరి మండలానికి చెందిన వరలక్ష్మి మాట్లాడుతూ మా అమ్మమ్మ ఆరోగ్యం బాగాలేనందున సూపర్‌స్పెషాలిటీల ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని ఆసుపత్రిలో ఎటువంటి సదుపాయాలు లేవని, వీల్‌ఛైర్‌లో తీసుకెళ్లాలంటే 200 నుండి 300 వరకు అడుగుతున్నారని యూరిన్ పైపు వేయాలంటే 500 అడుగుతున్నారని సెలైన్ బాటిల్ పూర్తయినా కూడా నర్సులు స్పందించడంలేదని బెడ్డుపై దుప్పట్లు మార్చడం లేదని బాత్రూంలు శుభ్రం లేవని ఏదైనా అడిగితే వారు ఇది ప్రైవేటు కాదని, అన్ని ఉచితంగా చేస్తున్నామని చెబుతున్నారని ఇరిటేషన్‌తో గట్టిగా అరుస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆసుపత్రిలోని సిసి కెమెరాలను పరిశీలించి వారిపై చర్యలు తీసుకుంటామని ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులకు సూచించడం జరుగుతుందన్నారు. యల్లనూరు మండలానికి చెందిన రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గోకులం పథకం ద్వారా రేకుల షెడ్డును ఏర్పాటు చేసుకున్నామని నవంబర్‌లో ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందని దీనిలో టెక్నికల్ అసిస్టెంట్ చెప్పిన వారి ద్వారానే ఈ పనిని పూర్తి చేయడం జరిగిందని, వారు చెప్పిన నాణ్యతతోనే పూర్తి చేయడం జరిగిందని బిల్లు పెట్టడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అలాగే 2,30,000లకు గాను మార్జిన్ మనీ 10 శాతం పోగా 1,86,000 లేక 1,87,000 మాత్రం వస్తుందని అంటున్నారని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద మీకు ఎంత అర్హత వుందో పరిశీలించి అంత వచ్చేటట్లు చూస్తామని అదేవిధంగా అధికారులు వారి విధి నిర్వహణలో ఇలాంటి అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ సమ్యలపై 13 మందితో మాట్లాడడం జరిగిందని, రోడ్లు, కాలువలు, వీధిదీపాలు, ఇంటి పన్నులకు సంబంధించి ఆస్తుల పంపకాలకు సంబంధించి తదితర సమస్యలపై ప్రజలతో మాట్లాడడం జరిగిందని వారి సమస్యలు తెలుసుకుని తగు సూచనలు సలహాలను అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత లాభం చేకూర్చి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని తీర్చే విధంగా తోడ్పడతామని వేగవంతంగా సమస్యలు పరిష్కారం చేసే విధంగా తోడ్పడతామని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిపిఒ నాగరాజునాయుడు, జిల్లా పరిషత్ సిఒఒ ఆర్.రామచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యసాయి శత జయంతి ఉత్సవాల నిర్వహణకు నివేదికలు సిద్ధం చేయండి

- 10 లక్షల మంది హాజరవుతారని ప్రాథమిక అంచనా
- ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదు - జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



శతజయంతి ఉత్సవాల నిర్వహణపై సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

భగవాన్ సత్య సాయి బాబా పెద్ద జయంతి ఉత్సవాలను నవంబర్ 2025లో ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు వెంటనే నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి అందించేందుకు సిద్ధంగా ఉంచాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాబోయేసత్యసాయి బాబా 100 జయంతి ఉత్సవాలపై ముందస్తు ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్, ట్రస్ట్ ప్రతినిధుల సి.రోమెల్, చలం, చీఫ్ ఇంజనీర్ వృష్టి , వాసుదేవన్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా ఎస్ పి వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ నెల 2025 సంవత్సరములో జరిగే శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి ఉత్సవాలలో ఎలాంటి పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు, విమానాశ్రయము, ఆర్టిసి బస్టాండు, చిత్రావతి నది సుంద్రీకరణ పనులు, మొబైల్ టాయిలెట్స్, రవాణా సేవలు, సురక్షితమైన తాగునీరు, మెడికల్ క్యాంపులు, ఏర్పాటు చేసుకోవాలని, రోడ్డు పనులను నాణ్యతగా ఉండాలని తెలిపారు, ధర్మవరం రైల్వే స్టేషన్, పుట్టపర్తి రైల్వే స్టేషన్ భక్తులు కావలసిన వసతులు కొరకు ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ తాత్కాలిక ఆశ్రయాలు, వసతి, మరుగుదొడ్లు మరియు నీటి సౌకర్యాలను ఏర్పాటు చేయండి. వివిధ ప్రదేశాలలో హెలిప్యాడ్‌లు నిర్మించాలి. విఐపిలు, వివిఐపీలకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలని, పుట్టపర్తి పట్టణంలో వివిధ ప్రదేశాలలో బస్సుల స్టాపుల సంఖ్యను ఏర్పాటు చేయాలన్నారు. ధర్మవరం రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తి బస్ స్టేషన్ కనెక్టివిటీ వరకు శిగిది వైపు ప్రత్యేక బస్సుల సంఖ్యను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి పట్టణమంతా పరిశుభ్రమైన సిసి రోడ్డులు ఉండాలని, వెస్ట్ గేట్ సైడ్ రోడ్డు విస్తరించబడాలని తెలిపారు. చిత్రావతి నది, బుక్కపట్నం చెరువు, సుంద్రీకరణ పనులు చేపట్టాలని తెలిపారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ సుమారు 10 లక్షల మంది భక్తులు రానన్నారని అంచనా వేశారు. ప్రపంచ దేశాల నుంచి అనేకమంది రాయబారులు, దేశంలోని వివిధ రాష్ట్రాల గవర్నర్లు, రానున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ట్రస్ట్ సభ్యులు అందరం కలిసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, ఆర్డిఓ సువర్ణ, ఆర్ అండ్ బి ఇంజనీర్ సంజీవయ్య, ఎస్ సి పి ఆర్ మురళీమోహన్, డిపిఓ సమత,జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు బ్రాహ్మణ సంఘం సన్మానం



మున్సిపల్ చైర్మన్ రమేష్ ను కలిసిన బ్రాహ్మణ సంఘం సభ్యులు

హిందూపురం ఫిబ్రవరి 06 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపల్ చైర్మన్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డి.ఈ రమేష్ ను గురువారం హిందూపురం పట్టణం బ్రాహ్మణ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ రమేష్ సారథ్యంలో హిందూపురం పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిఎస్టి పెట్రోల్ బంక్ యజమాని విశ్వనాథ్, ఇంజనీర్ ప్రసాద్, బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా హిందూపురం పట్టణంలోని త్యాగరాజ నగర్ శివాలయం కమిటీ సభ్యులు నూతన మున్సిపల్ చైర్మన్ రమేష్ ను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్, అశోక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న నాయకులు

పరిగి ఫిబ్రవరి 06 ప్రభాతవార్త

పరిగి మండల కేంద్రంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహ ఏర్పాటుకు గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, మారుతి లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారం చేపట్టి తెలుగువాడు ఎక్కడున్నా సగర్వంగా తలెత్తుకునేలా చేసిన ఘనత నందమూరి తారక రామారావుదని అన్నారు ఎన్టీఆర్ పాలనలో పేదలకోసం ఎన్నో సాహసోపేతమైన పథకాలు తీసుకొచ్చారన్నారు. తెలుగు దేశం పార్టీ స్థాపించి తెలుగువారందరిని ఏకతాటిపై తెచ్చి అనతికాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందన్నారు. అనంతరం మసీదు ఆవరణలో నూతన బోర్వెల్ కు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుజుకి యాక్సెస్ ఆవిష్కరణ

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 06 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనాన్ని ఆవిష్కరిస్తున్న డి.టి.ఓ కరుణసాగర్ రెడ్డి, ఎం.డి భువన్, తదితరులు

పట్టణంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న ఆర్ఎస్బి సుజుకి షోరూంలో గురువారం నూతన సుజుకి యాక్సెస్ ద్విచక్ర వాహనాన్ని జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, ఆర్ఎస్బి సుజుకి మేనేజింగ్ డైరెక్టర్ భువన్ కుమార్, సుజుకి కార్పొరేషన్ ఏరియా మేనేజర్, రీజినల్ మేనేజర్ లు ద్విచక్ర వాహనాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అతివేగం ప్రమాదకరమని వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని తెలిపారు అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ భువన్ కుమార్ మాట్లాడుతూ నూతన సుజుకి యాక్సెస్ వాహనాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని సుజుకి యాక్సిస్ వాహనం కు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోందని నూతన వాహనం మరింత ఆకర్షవంతంగా ఉంటుందని తెలిపారు ఈ వాహనానికి ఇప్పటికే అధిక సంఖ్యలో బుకింగ్స్ వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్బి సుజుకి షోరూం సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగనవాడీ కార్యకర్త మృతి

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 6 ప్రభాతవార్త



అంగనవాడి టీచర్ జయమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అంగన్వాడి లీడర్స్

వ ం డ ల పరిధిలోని విట్లంపల్లి గ్రామంలో అంగన వాడీ టీచర్ జయమ్మ అనారోగ్యంతో మృతి చెందినది విషయం తెలుసుకున్న అంగన వాడీ సెక్టార్ లీడర్స్ తిప్పీరమ్మ, వన్నూరమ్మ ఐసిడిఎస్ అధి కారులకు సమాచారం అందించి గత సమ్మె కాలంలో జరిగిన ఒప్పందం ప్రకారం విధులలో మృతి చెందిన అంగనవాడీ కార్యకర్తకు మట్టిఖర్చులకు 15,000 రూపాయలను సూపర్ వైజర్ ఓబుళమ్మ గారితో కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.. అంగనవాడీ కార్యకర్తకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు ప్రభుత్వం వారికి సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు కార్యక్రమంలో అంగనవాడీలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లోన్‌లకు దరఖాస్తు చేసుకోండి

కంబదూరు , ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న ఏవో తిప్పయ్య

ఏపీ ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన కార్పొరేషన్ లోన్లకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని కంబదూరు ఎంపీడీవో రామచంద్ర ఆదేశాలమేరుకు గురువారం ఏవో తిప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్పొరేషన్ లోన్ లకు సంబంధించిన యూనిట్ వివరాలను మీడియాకు వెల్లడించారు. కాపు కార్పొరేషన్, 10, బీసీ కార్పొరేషన్ 39, ఈ బీసీ 3 యూనిట్లుగా ప్రభుత్వం ప్రకటించినట్లు తెలియజేశారు. బ్యాంకు లింకేజీ ఆధారంగా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అధికారులు చెప్పారు. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 8 ఆఖరి తేదీ అని అన్నారు. అయితే కాపు కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు ఫిబ్రవరి 6వ తేదీతో ముగిసిందని తెలిపారు. కావున అర్హులైన వారు మిగిలిన కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ప్రజల కోసమే పనిచేస్తా..

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:



బాధితుడి వద్దకు వెళ్ళి పలకరించి మెరుగైన వైద్యం అందించాలన్న ఎమ్మెల్యే అమిలినేని

అనంతపురం జిల్లా శెట్టూరు మండలం కనుకూరు గ్రామానికి చెందిన గురుమూర్తి అ నా రో గ్య ం తో బాధపడుతూ ఎమ్మెల్యే అమిలినేని ని కలిసేందుకు వాహనంలో రావడంతో స్థానికులు చెప్పడం వెంటనే తనే స్వయంగా వాహనం వద్దకు వెళ్ళి బాధితుడుని పరామర్శించి వెను వెంటనే అనంతపురం సూపర్ స్పెషల్ ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి చికిత్స కోసం ఏర్పాటు చేశారు. అనంతపురం ఆసుపత్రికి వెళ్ళేందుకు అవసరమైన వాహన ఖర్చులు కూడా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమకూర్చి పంపారు. గురుమూర్తి బంధువులు హర్షం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రణాళికా బద్ధంగా చదువుకుంటే ఉత్తీర్ణత సాధ్యం

### - బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూతారి

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ప్రేరణ శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని, ఉత్తమ మార్కులు కూడా సాధించవచ్చని బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూతారి పేర్కొన్నారు. గురువారం బిసి బాలికల కళాశాల వసతి గృహంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్స్ లో 647 మంది విద్యార్థులు చదువుతున్నా రన్నారు. ప్రేరణ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం క్రియేటర్ కృష్ణ మాట్లాడుతూ పరీక్షాలంటే భయం వీడి, ఇష్టపడి చదువుకొని పరీక్షలు రాసే విధానాన్ని వివరించి, విద్యార్థులలో మానసిక స్థయిర్యాన్ని నింపారు. అనంతరం డిడి సొంత నిధులతో పాడ్స్, పెన్నులు, మరో దాత మల్లేసు(వార్త ) వితరణతో విద్యార్థులకు జామెట్రీ బాక్సులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఈ ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేశులు, కళ్యాణదుర్గం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గంగాద్రి, బీసీ హాస్టల్స్ వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో సమయాన్ని వృథా చేయకండి. బీసీ వెల్ఫేర్ డీడీ సూచన..

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:

పట్టణంలోని బిసి కళాశాల హాజ్టల్లో కళ్యాణదుర్గం డివిజన్‌కు సంబంధించి పదో తరగతి విద్యార్థులకు సంబంధించి ప్రేరణ-శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖా డిప్యూటీ డైరెక్టర్ కుష్బూతారి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్స్‌లో 647 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. పదో తరగతి విద్యార్థులందరికీ ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా డివిజన్ స్థాయిలో ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మొదట తాడిపత్రి, ఆ తర్వాత అనంతపురం, ఆఖరి రోజు కళ్యాణదుర్గం డివిజన్లో ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్షలకు ఇంకా నెలరోజుల సమయం ఉందని, అందువలన సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు. మేము కచ్చితంగా ఉత్తీర్ణత సాధిస్తామని పమ్మకంతో చదువుకోవాలన్నారు. బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, వార్డెన్లకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం క్రియేటర్ కృష్ణ ప్రేరణ కలిగించారు. ఆ తర్వాత డిడి తన సొంత ఖర్చులతో పాడ్స్, పెన్నులు, దాత వార్త రిపోర్టర్ బి.మల్లేసు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు జామెట్రీ బాక్సులు పంపిణీ చేసి ఆల్‌దిబెస్ట్ తెలియజేశారు. ఈ సందర్భంగా వార్త రిపోర్టర్‌ను డిడి అభినందించారు. అలాగే ఇంగ్లీష్, గణితము, సైన్సు సబ్జెక్టుల పైన ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా ఎస్ ఆర్ శంకరన్ వనరుల కేంద్రాన్ని డిడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గంగాద్రి, బిసి హాస్టల్ వార్డెన్లు రాజశేఖర్ నాయుడు, పద్మావతి, అరుణ, ఓబులమ్మ, నాగరాజు, సత్యనారాయణ, ఆదినారాయణ, సతీష్, అశ్వత్, టీచర్లు రవీంద్ర, అరవింద్, సత్య ప్రసాద్, వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఫీజుల దందాపై చర్యలు తీసుకోవాలి- పిడిఎస్‌యూ

కణేకల్లు, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్

ప్రైవేట్, కార్పొ రేట్ జూనియర్ కళాశాలలో ఫీజుల దందాలను అరికట్టాలని పిడిఎస్ యూ జిల్లా ఉపా ధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభమవుతున్న సందర్భంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయలు దోచుకుంటున్న విద్యా సంస్థల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ వసూళ్లకు కాదేది అనర్హం అన్న చందంగా వ్యవహరిసూనత ఉన్నాయిఅన్నారు. ప్రైవేట్ కార్పొరేట్, ఇంటర్ కళాశాల యజమాన్యాలు బోర్డు పరీక్షలకు ముందు నిర్వహించే ప్రాక్టికల్స్ క్యాష్ చేసుకునేందుకు విద్యార్థులపై ఒత్తిడి తీసుకువస్తున్నాయన్నారు. ఒకవైపు మొత్తం ఫీజు చెల్లించాలని, మరో వైపు ప్రాక్టికల్స్‌లో పాస్ కావాలన్నా అధిక మార్కులు వేయాలన్న పరీక్షల సిబ్బందికి డబ్బులు ఇవ్వాలని, అక్రమ వసూలకు పాల్పడడం ఆయా విద్యాసంస్థల యజమాన్యాల దిగజారుతున్నాయన్నారు. అనేది నిదర్శనం ప్రాక్టికల్స్ పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుండి వేయి రూపాయల నుండి మూడు వేల రూపాయల వరకు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై భారం మోపుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. దీని వల్ల విద్యార్థులు సరిగ్గా పరీక్షలు రాయక ఫెయిల్ అయ్యే పరిస్థితి ఉంటుందని, అలాంటి పద్ధతిని వెంటనే సరిద్దిది విద్యార్థులకు న్యాయం చేయాలని, అంతేకాకుండా కరువు జిల్లాలో ఇంటర్‌మీడియల్ విద్యా సంస్థల యాజమాన్యం ప్రాక్టికల్ అక్రమ దందాకు పాల్పడటం విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకోవడం ప్రపారంబించారన్నారు. ఇప్పటికే అక్రమ వసూళ్లపై తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నా ఆర్ఐఓ చోద్యం చూస్తూ ఉండటం సిగ్గుచేటన్నారు. అక్రమ వసూళ్లు పాల్పడుతున్న కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్యవిద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంప్రసాద్, కణేకల్లు మండల అధ్యక్షులు మహేంద్ర, కార్యదర్శిబాబా ఫకృద్దీన్, పిడిఎస్‌యు నాయకులు ఆనంద్‌రాజు, సురేష్, శర్మస్, సుశాంత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను కాపాడడానికి పోలీసులకు సహకరించండి

### వ్యాపారస్తులు సీసీ కెమెరాలు అమర్చుకోండి.. సీఐ జయనాయక్

రాయదుర్గం, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:



విలేఖర్లతో మాట్లాడుతున్న సీఐ జయనాయక్

పట్టణంలో శాంతి భద్రతలను కాపాడటానికి పోలీసులకు ప్రజలు సహకరించాలని సీఐ జయనాయక్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేఖర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టణ ప్రజలు, ఆల్‌మర్చంట్ యాజమాన్యం, విద్యావంతులు, యువకులు శాంతి భద్రతలను అరికట్టడారనికి భాగస్వామ్యం వహించాలన్నారు. పట్టణంలో శాంతి భద్రతకు, సైబర్‌నేరగాళ్లను అరికట్టేందుకు ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉన్న పాత్రికేయ మిత్రులు సైతం శాంతి భద్రతల కోసం కీలక పాత్ర వహించాలన్నారు. బహిరంగ సభలు, రాస్తోరోకోలు, ధర్నాలు పోలీసులు అనుమతి లేనిదే జరపకూడదన్నారు. వీటన్నిటికీ అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలను చేపడితే అలాంటి వారిపై చట్టరిత్య చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పోలీసులు మరియు పాత్రికేయులు ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలని సూచించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి.. మరొక్కరికి గాయాలు.

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:



మృతి చెందిన బోయ హనుమంతు

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మరొక్కరు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలు మండల పరిధిలోని 75వీరాపురం తాండా గ్రామంసమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. రాయదుర్గం నుండి జె. వెంకటాంపల్లి గ్రామంకు చెందిన చాకలి వన్నూరుస్వామి జె. వెంకటంపల్లి వైపు వస్తుండగా అదే సమయంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన బోయ హనుమంతు వాళ్ల మామ పోలేపల్లి గ్రామంలో అనారోగ్యంతో ఉండటంతో చూసుకొని తిరిగి ప్రయాణం వస్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడిక్కడే బోయ హనుమంతు మృతి చెందాడు. చాకలి వన్నూరుస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సమాచారం. మృతుడు కర్ణాటకలోని పెద్దరగుడ్డం గ్రామానికి చెందిన వాడు కాగా ప్రస్తుతం మొలకాల్మూరులో భార్య, ఇద్దరి పిల్లలతో నివశిస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు.

**హెల్మెంట్ ధరించి ఉంటే ఇంతపెద్ద ప్రమాదం జరిగేదే కాదు.....**

ఈ సంఘటనలో హెల్మెట్ ఇద్దరు కూడా ధరించలేదు. చాకలి వన్నూరుస్వామి తలకు తీవ్రమైన గాయలైయ్యాయి. హెల్మెంట్ బైకు వెనుకవైపు కట్టుకున్నాడు. కానీ తలకు ధరించిఉంటే తీవ్రమైన గాయాలు అయ్యేవి కావని సంఘటనా స్థలంలో ప్రజలు ఒకరికొక్కరఉ మాట్లాడుకున్నారు. అదే సమయంలో మృతి చెందిన బోయ హనుమంతు కూడా బలమైన దెబ్బ తలకే తగలడంతో ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. మృతుడు కూడా హెల్మెట్ ధరించి ఉంటే ఇంత పెద్ద ప్రమాదం నుండి బయటపడే వారేమో అని ప్రజలు మాట్లాడుతున్నారు. పోలీసులు ఎన్నో విధాలుగా ప్రతిరోజు రోడ్డు భద్రత నియమ నిబంధనలతో హెల్మెట్లు ధరించండి, సీటు బెల్టు పెట్టుకోమని ప్రతిరోజు పోలీసులు హెచ్చరించినా వాహన దారులు మాత్రం హెల్మెంట్లు ధరించకుండా హెల్మెంట్లు వాహనాలకు కట్టుకుని ఇలా ప్రాణాలు కోల్పోతున్నారంటూ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా వాహనదారులందరూ హెల్మెట్లు ధరించి సీటు బెల్ట్ పెట్టుకుని ప్రయాణించవలనని విజ్ఞప్తి చేశారు.

## పట్టుకున్న అక్రమ బియ్యాన్ని వదిలేశారు..!

-పోలీసు సిబ్బందితో దురుసుగా వ్యవహరించిన బియ్యం వ్యాపారి

-అందరినీ ప్రసన్నం చేసుకోవాలంటే మాకు చేతకాదని బుకాయింపు

-పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



పట్టుబడిన అక్రమంగా తరలిస్తున్న రాయితీ బియ్యం ఆటో

అక్రమంగా రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచిన ప్రజా పంపిణీ వ్యవస్థకు (పీడీఎస్) చెందిన బియ్యంను కొందరు పోలీసు సిబ్బంది పట్టుకోగా బియ్యం ఒక పోలీసు అధికారి ఆదేశాలతో ఆటోతో పాటు బియ్యంను విడిచిపెట్టిన ఘటన బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత (తెల్లవారితే గురువారం) ఉరవకొండ పట్టణంలో చోటు చేసుకుంది. ఈ ఘటన పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే..నైట్ బీట్లో ఉన్న కొందరు కానిస్టేబుళ్లకు శివరామిరెడ్డి కాలనీలో అక్రమంగా రవాణా చేయడానికి నిలువ ఉంచిన దాదాపు 20 బస్తాల రాయితీ బియ్యం తారసపడినట్లు సమాచారం. దీంతో వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించడానికి వారు ప్రయత్నిస్తుండగానే అక్రమ బియ్యం వ్యాపారి ఒకరు అక్కడికి చేరుకొని తరలిపంపును అడ్డుకోబోయారు. నెలనెలా మేము స్టేషన్‌కు నజరానా సమర్పిస్తున్నామని మా బియ్యాన్ని ఎలా సీజ్ చేస్తారని పోలీసులతో దురుసుగా ప్రవర్తించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే సదరు కానిస్టేబుళ్లు బియ్యం వ్యాపారి మాటలు పట్టించుకోకుండా లగేజీ ఆటోతోపాటు రాయితీ బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతలోనే ఒక కానిస్టేబుల్ వాహనంతోపాటు బియ్యం బస్తాలను పట్టుకొచ్చిన కానిస్టేబుళ్లకు ఫోన్‌చేసి వెంటనే బియ్యాన్ని వదిలేయాలని సార్ చెప్పారని హుకుం జారీ చేయడంతో చేసేదేమీ లేక సదరు నైట్ బీట్ కానిస్టేబుళ్ళు సదరు బియ్యం బస్తాలతో కూడిన వాహనాన్ని వదిలేయగా బియ్యం వ్యాపారి సోదరుడు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి నిర్భయంగా (ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ముందు) బియ్యం వాహనాన్ని తమ వెంట తీసుకెళ్లినట్లు సమాచారం. రాత్రంతా నడిచిన ఈ హై డ్రామా విషయమై పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చ కొనసాగుతోంది. నెలనెలా మావద్ద నజరానాలు పుచ్చుకొంటూ మా సరుకునే పట్టుకుంటారా అని రాయితీ బియ్యం అక్రమ వ్యాపారి దురుసుగా ప్రవర్తించడాన్ని కొందరు సిబ్బంది జీర్ణించుకోలేకపోతున్నారని సమాచారం. జిల్లా ఎస్పీ స్పందించి సమగ్ర విచారణ జరిపి అక్రమ బియ్యం వ్యాపారులతో నజరానాలు పుచ్చుకొని అక్రమ వ్యాపారానికి రెడ్ కార్పెట్ పరుస్తున్న పోలీసులెవరో గుర్తించి చర్యలు తీసుకొని బియ్యం అక్రమ వ్యాపారానికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది.

**సీఐ వివరణ :**

ఈ విషయమై యుపీఎస్ సీఐ బి. మహేశ్వరనందిను 'ప్రభాతవార్త' వివరణ కోరింది. ఆయన మాట్లాడుతూ అలాంటి ఏదీ తన దృష్టికి రాలేదని అయినా విచారణ జరుపుతానని అన్నారు.

## ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా మార్చేందుకు కృషి

### -వైద్యులు బాధ్యతగా పనిచేయాలి

### -ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం ఆసుపత్రి ఆవరణలో సలహా మండలి సభ్యుల ప్రమాణస్వీకారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చైర్మన్ హోదాలో హాజరై మాట్లాడుతూ వైద్యులు బాధ్యతగా పనిచేసి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. దూర ప్రాంతాల నుండి వైద్యం కోసం వచ్చే నిరుపేదలకు 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి 3 నెలలకు ఒకసారి సమావేశాలు ఏర్పాటు చేసి సభ్యుల సూచనలు, సలహాలు తీసుకుంటామన్నారు. వైద్యులు సమన్వయంతో పని చేసినప్పుడే ఆసుపత్రి అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా, వైద్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కోటి రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే సదరం క్యాంపుకు వచ్చే దివ్యాంగులకు భోజన వసతి కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆసుపత్రిలోని పలు సమస్యలను ఈ సందర్భంగా వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంతకుముందు సభ్యుల చేత డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కెసి హరికుమార్, డాక్టర్ పత్తి హిమబిందు, నాయకులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, తలారి మస్తానప్ప, బిఎస్ కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, జనసేన నాయకులు బండి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. స్థానిక రైల్వే కేంద్రీయ విద్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను, టీచింగ్ స్టాఫ్ గదులను పరిశీలించారు. అనంతరం విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అంతకుమునుపు జిల్లా కలెక్టర్ మండలంలోని సేవాఘడ్‌ను పరిశీలించారు. సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల నేపథ్యంలో సమీక్ష నిర్వహించారు. కల్పించాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్కిసాబ్, తహశీల్దార్ ఓబులేసు, సిఎస్‌డిటి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎస్సేరైటింగ్ కార్యక్రమం



ఎస్సే రైటింగ్ రాస్తున్న విద్యార్థులు.

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కార్యక్రమాన్ని ప్రధాన చార్యులు ఎం.రాజుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు రవాణా కార్యక్రమంలో పాటించవలసిన నియమ నిబంధనలపై ఎస్సే రైటింగ్ ప్రోగ్రాం ను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకుడు కే.గంగాధర, పౌరశాస్త్ర అధ్యాపకుడు హుస్సేన్, ఇండియా ధ్యాపకుడు మారుతి, చరిత్ర అధ్యాపకురాలు సావిత్రమ్మ, జీవశాస్త్రయాలకురాలు మీనాక్షి, బోటనీ అధ్యాపకుడు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన కొండూరు వేణు

హిందూపురం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



జగన్‌తో వేణు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌ను హిందూపురం నియోజకవర్గం పార్టీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చాలా రోజుల నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు చెప్పిన వేణు సడన్ గా మరల పార్టీఅధినేతను కలవడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సంబంధించి అధినేత ప్రస్తావించినట్లు తెలిసింది. వైసీపీ నుంచి గెలిచిన కౌన్సిలర్లు టిడిపిలోకి వారంతట వారే వెళ్లారా లేక ఎవరైనా ప్రోత్సహించి పంపించారా.. అని జగన్ ఆరా తీసినట్లు వేణు ప్రభాతవార్తకు తెలిపారు. హిందూపురంలో వైసీపీ నాయకులు కలిసి పార్టీ అభివృద్ధికి పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ఇకనుంచి తాను మరల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటారని చెప్పారు.

## హనుమంత వాహనంపై దేవదేవుడు



విహరిస్తున్న శ్రీవారు

హిందూపురం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ప్రసిద్ధి చెందిన హిందూపురం శ్రీ పేట వెంకటరమణ స్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకల్లో భాగంగా వేడుకల్లో మూడో రోజు శ్రీవారు హనుమంత వాహనంపై పురవీధుల్లో విహరించారు. కొల్హాపుర మహాలక్ష్మి, భూదేవి సమేత శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు.

# నుళిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదలపై ప్రభావం

## - ఎంఈఓ నరసింహరాజు



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

నుళిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదలపై ప్రభావం ఉంటు ందని, ఎంఈఓ నరసింహ రాజు పేర్కొన్నారు. ఈ నెల 10వ తేది న జాతీయ నుళిపురు గుల దినో త్సవ కార్యక్రమం అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించాల ని, ఎంఈఓ నరసింహరాజు పేర్కొ న్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నుళిపురుగుల నిర్మూలన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకి ఆల్‌బెండజోల్ మాత్రలు వేసు_న్నట్లు ఆయన తెలిపారు. నుళిపురుగులు సోకిన పిల్లలు రక్తహీనత, పోషకా హార లోపం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం జరుగు తుం దన్నారు. ఈ మాత్రలు వేయడం వల్ల పిల్లల ఎదుగుదలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగభూషణరెడ్డి, సిహెచ్ఓ గంగా ధర్, ఎంపిహెచ్ఎ నాగరాజు, ఏపిఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి నుళి పురుగు నివారణ కీలకం

## - అవగాహన పోస్టర్ల ఆవిష్కరించిన ఎంఈఓ, ఎంపిడిఓ



నుళి పురుగుల నివారణ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

రాప్తాడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

చిన్నారుల ఆరోగ్యానికి నుళిపురుగుల నివారణ చాలా కీలకమని ఎంఈఓ మల్లికార్జున, ఎంపిడిఓ విజయ్‌కుమారి అన్నారు. ఈ మేరకు గురువారం ఎంపిడిఓ ఆఫీసులో జాతీయ నుళి పురుగుల దినోత్సవం అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) వెల్లడించిన వివరాల ప్రకారం అధిక సంఖ్యలో చిన్నారులు నుళిపురుగుల కారణంతో అనారోగ్యం భారిన పడుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బందికి నుళి పురుగుల నివారణ మాత్రలపై ఇప్పటికే అవగాహన కల్పించారన్నానరు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపిఓ, సిహెచ్ఓ శివ ప్రసాద్, సూపర్‌వైజర్లు నరసింహులు, అరుణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బాధిత రైతు కుటుంబానికి పరామర్శ






: రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి పరామర్శిస్తున్న దృశ్యం

రాప్తాడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం, రాప్తాడు మండల కేంద్రానికి చెందిన రైతు దండు శివయ్య గడ్డివాములు దురదృష్ట వశాత్తు నిప్పంటుకుని కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న రాప్తాడు మండల టిడిపి ఇన్‌చార్జ్ ధర్మవరం మురళీ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు.. రైతు శివయ్యని కలిసి వివరాలు అడిగి తెలుసుకుని 20వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రైతు శివయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్తూ జరిగిన నష్టానికి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్తిక సహాయం అందిస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకు లేడు గ్రామానికి చెందిన టిడిపి కార్య కర్త వడ్డే నాగ రాజు గురువారం అనారో గ్యంతో మృతి చెందాడు.

# విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

## ఎంపిడిఓ దివాకర్,ఈఓఆర్‌డీ వెంకటనాయుడు,కార్యదర్శి హిదయతుల్లా

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామంలోని కెజీబిజిలో విద్యాను అభ్యసించే విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు ఎంపిడిఓ దివాకర్,ఈఓఆర్‌డి వెంకటనాయుడు,పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలియజేశారు. గురువారం అనంత రూరల్ మం డలం కురుకుంట గ్రామం పంచాయితీలోని కెజీబిజీ హస్టల్‌ను,పిహెచ్‌సిని వారుకక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లాతో కలసి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెజీబిజీ హస్టల్‌లో విద్యాను అభ్యసించే విద్యార్థులందరు బాగా చదువుకోవాలని ఏవైన సమ స్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని విద్యార్థులకు తెలియజేశా రు.అదే విధంగా హస్టల్‌లో ఏమైన సమస్యలు ఉన్నాయని కళాశాల ప్రిన్సి పాల్‌ను వారు కోరగ హస్టల్‌లోని చెత్త వేయడానికి ఇబ్బందులు ఉన్నాయని ఆ సమస్యను పరిష్కరించాలని ప్రిన్సిపాల్ ఎంపిడిఓను కోరగా తప్పకుండా ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. అనంతరం వారు విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనం పరిశీలించి వాటీని రుచిచారు.బోజనం తింటున్న విద్యార్థులను మీకు రోజు రుచికరమైన భోజనం అందిస్తున్నారని అడగంతో రోజు మంచి రుచికరమైన భోజనమే అందిస్తున్నారని తెలిపారు.పిహెచ్‌సి కేంద్రంలోని గదులను వారు పరిశీలించి అక్కడ నిర్వహించే వైద్యంపై డాక్టర్లను అడిగి తెలుసు కున్నారు.పిహెచ్‌సి పరిసరాలు ఆపరి శుభ్రంగా ఉండడంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.





వంటలను పరిశీలిస్తున్న అధికారులు.

# మహిళా టాయిలెట్ల నిర్మాణానికి అహుడా శ్రీకారం

అనంతపురం ఓల్డ్ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో మ హిళల కోసం ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణాకి అనంతపురం హిం దూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) శ్రీకారం చు ట్టింది. విస్తరిస్తున్న నగర జనా భాకు అనుగుణంగా టాయిలెట్ల నిర్మాణం లేదని అందులో నూ ప్రత్యేకంగా మహిళా టాయిలెట్లు లేవని అహుడా చైర్మన్ టీసి వరుణ్ గుర్తించి తన ప్రమాణ స్వీకారం సందర్భంగా మహిళా టాయిలెట్ల నిర్మాణం చేపడతా మని హామీ ఇచ్చారు హామీలో భాగంగా గురువారం అనంతపురం నగరం లోని పలు ప్రాంతాలలో మహిళా టాయిలెట్ నిర్మాణానికి అనువైన ప్రాంతాల ను గుర్తించడానికి అధికారులతో కలిసి స్వయంగా ఆయన పర్యటించి నిర్మాణానికి అవసరమైన సాధ్యసాధ్యాలను అధికారులతో అక్కడే చర్చించారు.

అనంత పురం నగరంలోని కాక బయట ప్రాంతాల నుండి కూడా వివిధ పనులపై నగరానికి వస్తున్న మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు నిర్మాణం చేయడం మంచి విషయం అని పలువురు మహిళలు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రెటరీ గౌరీ శంకర్, ఎగ్జిక్యూట్ ఇంజనీర్ దుష్యంత్, ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ఇషాక్, సర్వేయర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మాదిగల లక్ష డప్పుల ప్రతిధ్వని

## - నార్పల టీడీపీ నేత ఆకుల విజయ్ కుమార్ మద్దతు

.నార్పల: ఫిబ్రవరి 06 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో మాదిగల లక్ష డప్పులు - వేయి గొంతుల కార్యక్రమం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతోంది.ఈ కార్యక్రమానికి మద్దతుగా నార్పల మండల ఎమ్మార్పీఎస్ సోదరులకు నార్పల మండల టీడీపీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) 10 డప్పులను బహుమతి గా అందించారు. ఉద్యమానికి సంఘీ భావంగా ఆకుల విజయ్ కుమార్ ఎమ్మార్పీఎస్ సోదరులతో కలిసి డప్పు వాయిస్తూ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు రంగాపురం పుల్లప్ప మరియు మిత్ర బృందం వారు ఆకుల విజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కంది పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి సిపిఎం పార్టీ




మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నేతలు

రాప్తాడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు కంది పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి అని రైతు సంఘం నాయకులు ధర్నా చేయడం జరిగింది. ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజినేయులు మాట్లాడుతూ..

మండలంలో ఎక్కువగా కంది పంట సాగు చేయడం జరిగిందని రైతులందరూ కంది పంట శుద్ధి చేసుకుని నెలలు తరబడి ఇళ్లల్లోనే కందులు నిలువ చేసుకుంటున్నారని ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 31 మండలాలలో కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని జిల్లా అధికారులు పత్రిక ప్రకటన ద్వారా కూడా తెలియజేయడం జరిగింది. అయినా రాప్తాడు మండల కేంద్రంలో ఇంత వరకు కంది కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదు. అందుకోసం రాప్తాడు తహశీల్దారు కార్యాలయం దగ్గర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ధర్నా సందర్భంగా తహశీల్దార్ 7వ తేది కంది పంట కొనుగోలు కేంద్రం కచ్చితంగా ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు పోతులయ్య చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, భాస్కర్‌రెడ్డి లక్ష్మన్న కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ పోషక ఆహారంపై రెండవ రోజు ఆశా వర్కర్లకు శిక్షణ తరగతులు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:

గర్భిణీలు,బాలింతలు,ఎదిగే పిల్లలు సూక్ష్మ పోషక ఆహరం తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని డాక్టర్ ఈబి దేవి,అయిషాబి,మల్లేశ్వరితెలిపారు .ఆశా వర్కర్లకు సూక్ష్మ పోషక ఆహారంపై ఇన్స్టిట్యూట్ గ్లోబల్ న్యూ ఢీల్లీ వారి ఆధ్వర్యంలో ఐటిసి వారి సహకారంతో స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగం గా రెండోవరోజు 60 మందికి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ దర్గయ్య శిక్షణ తరగతు లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య అధికా రిని డాక్టర్ ఈబి దేవి,అయిషాబి,మల్లేశ్వరి హాజరైయ్యారు.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు,ఎదిగే పిల్లలు సూక్ష్మ పోషక ఆహా రం బాగాతీసుకోవాలన్నారు.

అలాగే వారు ఐయోడిన్ వాడకం వలన ఎంతో ఉపయోగం ఉందని వారికి పిల్లలు తెలివైన వారు పుటతారన్నారు. అంగ వైకల్యం రాకుండా ఉండాలంటే ఐయోడిన్ సూక్ష్మ పోషక ఆహారం తీసకోవా లన్నారు. ఫుడ్ పిరమిడ్‌ను పాటీస్తే ఎన్నో ఆనారోగ్య సమస్యలు నివారించు కోవచ్చా రు. ఆశావర్కర్లలు శిక్షణలో నేర్చు కున్న విషయలనుక్షేత్ర స్థాయిలో కితీసుకపోతే ప్రజలుఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంత రం రెండు రోజులు పాటు శిఓణ తరగ తులు ముగించుకున్న ఆశావర్కర్లుకు సర్టి ఫికెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, సుదర్శన్‌రెడ్డి, పోతుల య్య, రోహేన,రమణమ్మ, ఐదు మండలలా ఆశావర్కర్లలు తదితరులు పాల్గొన్నారు.







శిక్షణా తరగతుల సర్టిఫికెట్లు అందుకున్న ఆశావర్కర్లు.

# రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిఎస్‌డిటి



రేషన్ షాపును తనిఖీ చేస్తున్న డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి

కూడేరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని కూడేరు గ్రామంలోని 1214001, 1214025 రేషన్ దుకాణాలను సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. దుకాణంలో ఉన్న బియ్యం బస్తాలను, స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రజలకు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్ఓ ఎర్రమ్మ, విఆర్ఏలు పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాలు ఫిబ్రవరి15లోపు వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

## - డియల్‌పిఓ విజయకుమార్‌రెడ్డి.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాలోని ప్రతి గ్రామంలో గల చెత్త సంపద కేంద్రాలు ఫిబ్రవరి15లోపు వినియోగంలోకి తీసుకవచ్చే విధంగా ప్రతి పంచాయితీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డియల్‌పిఓ విజయకుమార్‌రెడ్డి, ఎంపిడిఓ దివాకర్,ఈఓఆర్‌డి వెంకటనాయుడు తెలియజేశారు. గురువారం అన ంత రూరల్ మండలం కురుకుంట గ్రామం పంచాయితీలోని చెత్త సం పద కేంద్రాన్ని వారుకక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిద యతుల్లాతో కలసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 16 స్వచ్ఛ భారత్ చెత్త సంపద కేంద్రాలు ఉన్న వాటీని సక్రమంగా వినియోగించుకోలేదని ఈ కేంద్రాలను అన్నింటీని ఫిబ్రవరి15 లోపు వినియోగంలోకి తీసుకవచ్చి గ్రామాల్లోని చెత్తను సేకరించి కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వీటీపైన పంచాయితీరాజ్‌శాఖ కమీషనర్,పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎక్కువ దృష్టి పెట్టడం జరిగందని కావున వీటి విని యోగంపై తగు చర్యలు తీసుకో వాలన్నారు. చెత్త సంపద కేంద్రా లలో ఎక్కడైన క్లాప్ మిత్రలు లేని చోటును గురించి అక్కడ క్లాప్ మిత్రను నియ మించాల న్నారు.అలాగే గ్రామాల్లో ఎప్పటీకి అప్పుడు చెత్తను శుభ్రం చేయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరో గ్యంను కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త ఆదినారా యణ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కురుకుంటలోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలు

అనంతపురం ఓల్డ్ టౌన్ 6 ప్రభాతవార్త

అందరు ఉన్న అనాథగా మిగిలిన వ్యక్తి కి వారి కుటుంబ సభ్యులను ఒప్పించి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి సమక్షం లో అంతిమ సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకుంది నగరానికి సాయి ట్రస్ట్. తాడిపత్రి లేబర్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో పనిచేస్తున్న సుబ్బయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా బంధువులు ఎవరు మృతదేహాన్ని తీసుకుపోవడానికి ముందుకు రాకపోవడంతో సాయి ట్రస్ట్ అధ్యక్షులు విజయ సాయికుమార్ ముందుకు వచ్చి మృతదేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

**In the Court of the Ist Addl. District Judge, ANANTAPURAMU**
**I.A.172/2020, I.A.173/2020, I.A.359/2023, I.A.360/2023 in I.A.839/2016 in O.S.No: 151/2014**
**Between** :
S.Kabul Saheb and another.
...Petitioners/ Plaintiffs
and
Tadipatri Chinna Khasim and others..
...Respondants/ Defendants
**Notice to Respondant/Defendant No:2**
**R2:** T.Balamma, W/o Late T.Babaiah, R/of D/No. 1-3-330, Akkampalli Village, Anantapuramu Mandal.
పై నెంబరు కేసులో 2వ Respondant/ Defendant అయిన మీ హాజరు నిమిత్తము 14/02/2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**M.Guruswamy,** Advocate
Anantapuramu, Cell : **9701942549**

04ATP06_04ATP06.qxd 06-02-2025 PM 10:59 Page 1



## జూనియర్ కళాశాల, హై స్కూల్, ఉర్దూ స్కూల్, ఒకేషనల్ కళాశాలలో తనిఖీలు

### - ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ఒక వరం - విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి మధ్యాహ్నం భోజనం - మంత్రి నారాలోకేష్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

.ఇంటర్మీడియెట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం విద్యార్థులకు ఒక వరంగా మారిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన ఆనరు. గురువారం అనంతపురం నగరంలోని కొత్తూరు జూనియర్ కళాశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన సమయానికి ఆయన కళాశాలకు వెళ్లారు. అదే ప్రాంగణంలో ఉన్న హై స్కూల్, ఉర్దూ స్కూల్, ఒకేషనల్ కళాశాలలో కూడా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న విద్య గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. అనంతరం వారితోనే కలిసి భోజనం కూడా చేశారు.

మధ్యాహ్న భోజన పథకంపై విద్యార్థుల స్పందన అడిగి తెలుసుకున్నారు. గతంలో ఆకలితో ఉండేవారమని సాయంత్రం ఇంటికి వెళ్ల కనే తినేవారమని విద్యార్థులు అన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థి తి లేదని మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత కళాశాలలోని ఎక్కువసేపు ఉండి చదువుకుంటున్నామని విద్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అనంతపురం న్యూటౌన్ జూని యర్ కళాశాలకు సుమారు 20 మండలాల నుంచి విద్యార్థులు వస్తుంటారని, వీరు మధ్యాహ్నం భోజనం చేసే పరిస్థితి ఉందన్నారు. అయితే తాజాగా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజన ప్రవేశ పెట్టడంతో ఇది విద్యార్థులకు ఒక వరంగా మారిందన్నారు. కడుపునిండా భోజనం చేసి సాయంత్రం వరకు చదువుకుంటున్నారన్నారు. ఇక్కడ ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత శాతం పెంచేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తుండటంపై అధ్యాపకులను అభిన ందించారు. త్వరలో పాలిటెక్నిక్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేట్ బాలాంజినేయులు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తి యార్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దీన్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, తెలుగు యువత నాయకుడు నెట్టం బాలకృష్ణ, టిడిపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, తెలుగుదేశ ంపార్టీ నాయకులు భక్తవత్సలం నాయుడు, వడ్డే వెంకటేష్, ఇస్మాయిల్, సిరిసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో 7 నుండి 9 వరకు మా అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు




లక్ష్మీపతి రాజు మాట్లాడుతున్న దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త బ్యూరో

స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం మా అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇంజనీర్ సుధాకర్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ పాల్గొని వారు మాట్లాడుతూ ఈనెల ఏడు నుంచి 9 వరకు మా అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గత 43 సంవత్సరాలుగా మాస్టర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మానవ జీవితంలో ఆరోగ్యంగా జీవించడానికి వాకింగ్ ,యోగా , మానసిక ఉల్లాస క్రీడలు ,ఆరోగ్య సూత్రాలపై చైతన్యం పరుస్తుందని అందులో భాగంగా అనంతపురం అనుబంధ సంస్థ అయిన మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ (ఎం.ఎం.ఏ )అనుబంధంగా పనిచేస్తుందని తెలిపారు .ఈ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు స్థానిక పిటిసి నందు 7 తేదీ నుండి 9వ తేది వరకు నిర్వహించబడునని రాష్ట్రం నలుమూలన నుండి ఆయా జిల్లా స్థాయిలో విజేతలైన క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొం టారని చెప్పారు. ఈ పోటీలలో 30 సంవత్సరాల వయసు నుండి 100 సంవత్సరాల వయసు గల మహిళలు, పురుషులకు అనేక క్రీడా పోటీ లు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.ఇటీవల ఈ కార్యక్రమానికి సంబ ంధించిన పోస్టర్ను షాప్ చైర్మన్ రవి నాయుడు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ గారు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ చేతులమీదుగా విడుదల చేశామని ఈ పోటీలలో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులు పెద్ద ఎత్తున నమోదు చేసుకోవడం జరిగిం దని చెప్పారు., శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని ప్రారం భిస్తా మని అన్నారు. ఉమ్మడి అనం తపురం జిల్లా నుండి అనేకమ ంది క్రీడాకారులు ఇప్ప టికే నమోదు చేసుకోవడం జరిగిందని ,ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం మా సంస్థ ఎల్లవేళలా ప్రజల మెరుగైన ఆరోగ్య సమాజం నిర్మాణ కోసం పాటు పడుతుందని చెప్పారు .ఇదే స్ఫూర్తితో కొనసాగిం చాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంత గొప్ప మెగా ఈవెంట్‌ను నిర్వహించడానికి అనంతపురం జిల్లాని ఎంచు కోవడం హర్షనీయమని. ఈ పోటీలను అత్యధిక సంఖ్యలో క్రీడా అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఉత్సాహ వం తులు ఎవరైనా ఉంటే వారు సంస్థ సెక్రటరీ నంబర్ 9502539 888 సంప్రదించి పేరు నమో దు చేసుకోవచ్చని తెలిపా రు. ఈ కార్యక్రమానికి మా అసోసి యేషన్ జిల్లా సెక్రెటరీ వీజీ లోకనాథ్ ,సభ్యులు బి .ఈశ్వర్‌రెడ్డి ,రోళ్ల భాస్కర్ ,సుంకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదు

### రూరల్ మండల నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత



సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే తొలి ప్రధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. గురువారం రూరల్ మండల నాయకులతో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం నిర్వహించి గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామాల వారిగా నాయకులతో ఆరా తీశారు. ప్రధానంగా ఇంటి పట్టాల విషయంపై చర్చించారు.గతంలో రూరల్ మండలంలో కొన్ని లేఔట్లలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని అయితే వాటిలో ఒక్కటీకూడా పూర్తి కాలేదని ఆ లేఔట్లలో స్థానికులకే ఇళ్ల పట్టాలు దక్కలేదని కాని అవసరం లేనివారికి చాలా మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని దానితో అవి నిరుపయోగంగా ఉన్నాయన్నారు.ఈ విషయంపై హౌసింగ్,రెవిన్యూ అధికారులతో మాట్లాడడంతో అలాంటి జాబితా సిద్ధ ం చేశామని దీనిపై ప్రభుత్వా నికి నివేదిస్తామని అధికారులు తెలపడం జరిగిందన్నారు. గ్రా మాల్లో ఇళ్ల లేని వారి జాబితా ను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత నాయకులను ఆ దేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒ క్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తామని, మి గిలిన సమస్యలను ప్రధాన్యత వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమ ంలో మండల, గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో హంద్రీనీవా ప్రాజెక్టును గాలికొదిలేశారు



మంత్రులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జనవరి 6 ప్రభాతవార్త

హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై చర్చించేందుకు విజయవాడలోని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నాను. గురువారం ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ , రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు ఎస్.సవి తమ్మ , కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ , హిందూపురం నియోజకవర్గ ప్రతినిధి శ్రీనివాసరావు, హంద్రీనీవా ప్రాజెక్టు అధికారులు, నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు పనుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన రూ.2,629కోట్ల విలువైన పనులపై చర్చించాము. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో హంద్రీనీవా ప్రాజెక్టు కోసం కనీసం బస్తా సిమెంటు కూడా వాడలేదు, ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. హంద్రీనీవా ప్రాజెక్టులో ఉన్న పంపులను కూడా జగన్ సర్కార్ పూర్తి సామర్థంతో ఉపయోగించలేదు. దీనివల్ల ఉమ్మడి అనంతపురంజిల్లా ప్రజలు, రైతులు అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అనంతపురం జిల్లా ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ని కోరడం జరిగింది. దీని కోసం అధికారులు, మంత్రులు సమగ్రమైన ప్రణాళిక తయారు చేశారు. త్వరలోనే హంద్రీనీవా ద్వారా అనంతపురం జిల్లా వాసుల నీటి కష్టాలు తీరతాయని సమావేశం ద్వారా అర్థమైంది. హంద్రీనీవా ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిచ్చిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కు జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు.

## హంద్రీనీవా పురోగతిపై సమీక్ష



మంత్రితో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఫిబ్రవరి :6 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై విజయవాడలోని చిన్న నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో గురువారం ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రులతోపాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనులు పెండింగ్ పనులకు నిధులపై సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, మంత్రి సవిత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, హిందూపురం ఎమ్మెల్యే ప్రతినిధి శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పుష్ప పల్లకిలో శ్రీ కొండమీదరాయుడు



పుష్పపల్లకిలో ఊరేగుతున్న శ్రీవారు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శ్రీ కొండమీదవెంకట రమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి గురువారం దేవరకొండపై పుణ్యహవాచనం, అంకురార్పణం,ధ్వజారోహణం నిర్వహించి సాయింత్రం బుక్కరాయసముద్రం గ్రాంలోకి శ్రీవారిని తీసుకొచ్చి పుష్ప పల్లకిలో గ్రామంలో ఊరేగించారు. స్వామి వారు ఊరేగే రథాన్ని రంగురం గుల విద్యాత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యే కంగా అలంక రించారు. భక్తులు స్వామి వారు ఊరేగే వీధుల్లో రంగు వల్లిలు వేశారు,భక్తులు కాయ కర్పూరం ఇచ్చి ముక్కులు తీర్చుకున్నారు.నేడు సింహవాహనం పై కొలువు తీరనున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ,భక్తులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు, గుజరాత్ హైకోర్టు తీర్పులను అమలు చేయాలి

### - అంగన్‌వాడీ కార్యకర్తలను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్




మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

అనంతపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త బ్యూరో

గణేనాయక్ భవన్‌లో రాష్ట్రపతికి అంగన్‌వాడీలు వ్యక్తిగత అర్జీలు ద్వారా తమ సమస్యలు పరిష్కారం చేయానలి సమర్పించారు. వాటిని రాష్ట్రపతికి కొరియర్ ద్వారా, ఫిబ్రవరి 13వ తేది బడ్జెట్ సమావేశాలు సందర్భంగా సమర్పిస్తున్నారు. వాటిని నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్‌జిల్లా గౌరవాధ్యక్షులు జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, శకుంతల, రమాదేవి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో 42 రోజుల పోరాట ఫలితంగా అంగన్‌వాడీలకు మట్టి ఖర్చుల నిమిత్తం 15వేలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ సమస్యలో అన్ని పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం అంగన్‌వాడీ వేతనాలు పెంచాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్క ర్లుగా చేస్తూ జీఓ చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూ నియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 17 నుంచి దశల వారీగా పోరాటాలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి కాత్యాయని, అర్బన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శిలు నక్షత్ర, రేవతి, షాహినాలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రావణీశ్రీ



ఈశ్వరయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం పిబ్రవరి 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రేగడికొత్తూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కొర్రపాటి ఈశ్వరయ్య ఇటీవల్ల గుండె పోటు రావడంతో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చి వారిని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ గురువారం గ్రామానికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం పై తగుజాగ్రతలు పాటిస్తూ విశ్రాంతి తీసుకోవాలని సూసించారు. వారి వెంట టిడిపి నాయకులు పసుపుల శ్రీరామిరెడ్డి, దండువారిపల్లి ఆదినారాయణ,ఓబులపతి,అగ్రహారం రాము,పీట్ల రవీంద్ర, ఎద్దప్ప,వడియంపేట సర్పంచు నాగార్జున తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీపక్ రెడ్డి తో బీటెక్ రవి బేటి

అనంతపురం, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్ర సీడ్ యాప్ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డిని విజయవాడలోని దీపక్ రెడ్డి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తాజా రాజకీయాల గురించి చర్చించిన పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్ రవి)

## ప్రజల అవసరాల దృష్ట్యా రెగ్యులర్ తహశీల్దార్‌ని నియమించండి




మాట్లాడుతున్న సిపిఎం నేతలు

కూడేరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కూడేరు మండలానికి రెగ్యులర్ తహశీల్దారును నియమించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తోందని విలేకర్ల సమావేశంలో పేర్కొంది. మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కూడేరు మండలంలో రెగ్యులర్ తహశీల్దారు లేక మండలంలోని ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత వారం రోజుల నుంచి బిసి కార్పోరేషన్ రుణాల కోసం, విద్యార్థుల రెసిడెన్షియల్ స్కూల్‌కు అప్లై చేసుకోవడానికి కులం, ఆదాయం సర్టిఫికెట్లు జారీ చేయించుకోవడం కోసం అప్లికేషన్ దరఖాస్తులపై సంతకాల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చి మండల తహశీల్దారు కార్యాలయం దగ్గర పడిగాపులు కాస్తున్నారన్నారు. తక్షణమే ఆర్థిక శాఖ మంత్రి వర్యులు జోక్యం చేసుకొని కూడేరు మండలానికి రెగ్యులర్ తహశీల్దారును నియమించి స్థానిక సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృ షి చేయాలని కోరారు. అలాగే భూ సమస్యలు పరిష్కరించి సాగు దారులకి ఆన్‌లైన్‌లో తొల గించిన భూముల్ని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సాగులో ఉన్న రైతులకు సాగు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వం చెప్పిన విధంగా ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం మూడు సెంట్లు ఇచ్చి ఇల్లు మంజూరు చేయాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కరీంసాబ్, మండల సహాయ కార్యదర్శి వెంకటేషులు, మండల నాయకులు మల్లికార్జున, వీరప్ప, సూరి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వద్దు..ప్రాణాలే ముద్దు



మాట్లాడుతున్న రవాణా శాఖ ఉప కమిషనర్ వీర్రాజు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రహదారి ప్రయాణంలో నిర్లక్ష్య ం వద్దని, వ్యక్తి ప్రాణాలే ముద్దని రవాణా శాఖ అధికారులు యువ తకు పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణాశాఖ, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురు వారం కళాశా లలో విద్యార్థులకు రహదారి భద్రతపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి రవాణా శాఖ ఉప కమిషనర్ వీర్రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శశాంక్ మౌళి, రవాణా శాఖ అధికారులు సురేష్‌నాయుడు, ట్రాఫిక్ ఎస్ఐ భాస్కర్‌రాజు హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించి పలు అంశాలపై సూచించారు. డ్రైవింగ్ చేసే సందర్భంలో మనం చేసే నిర్లక్ష్యం ఒక కుటుంబ సభ్యుల జీవితాన్ని నాశనం చేస్తుందని, దాంతోపాటు మన కుటుంబం కూడా చిన్నాభిన్నం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి మనోహర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు విష్ణుప్రియ, సుధాకర్, శ్రీనివాసులు, రామకృష్ణ, సోమశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు నిబంధనలు సవరించండి

### - సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు



కందుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అగ్రికల్చ ర్ వ్యవసాయ గోడౌన్‌లో ఏర్పా టు చేసిన కందులు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిఐటియు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా నాట్యమండలి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. మార్క్ ఫెడ్ కంపెనీ ద్వారా కందుల అమ్మకానికి తె చ్చిన రైతుల వివరాలు అడిగారు. ఎకరాకు 2 క్వింటాలు కాకుండా నాలుగు, ఐదు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని రైతు సేవా కేంద్రాల ద్వారా కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్వింటాకు 7,550తోపాటు అదనంగా బోనస్ 2వేలు ప్రభుత్వం ప్రకటించి ఇవ్వాల . ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్య దర్శి భాస్కర్, శ్రీనివాసులు, లక్ష్మీపతి, లక్ష్మీనారాయణ, ఎరి స్వామి, ఆంజి నేయులు, పుల్లయ్య, మునె య్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలడెయిరీలలో తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అధికారులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

అసిస్టెంట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అనంతపురం వారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వారి ఆధ్వర్యంలో పి.తస్లీం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనంతపురంలో గల ఎం/ఎస్ సూరి పాల డెయిరీ, ఎం/ఎస్ మయూరి పాల డెయిరీలో ఆకస్మి క తనిఖీ నిర్వహించడం జరిగి ంది.

అందు లో భాగంగా అక్కడ అమ్మకానికి ఉంచిన గేదె పాలను నాణ్యత ప్రమాణాల పరీక్షల నిమిత్తం స్టేట్ ఫుడ్ లాబోరేటరీ, నాచారంకు పంపడం జరిగింది. మా తనిఖీలో మాల్టోడెస్ట్రిన్, పామ్ ఆయిల్, ఉప్పు లభ్యం కాలేదు. ప్రతి పాల వ్యాపారికి తెలియజేయడం ఏమనగా రైతుల నుంచి సేకరించిన పాలను కచ్చితంగా ప్రాథమిక పరీక్షలు నిర్వహించి అమ్మకాలు చేయవలెనని, దీనికి సంబంధించిన రికార్డులు షాప్‌లో పొందుపరచవలెనని, సేకరించిన పాలు ల్యాబ్ రిపోర్ట్‌లో ఏదైనా కల్తీ నిర్ధారణ జరిగినచో క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.